క్లుప్తంగా

ముఖ్యమంత్రిని కలిసిన నాయకులు


బుద్ధుడి విగ్రహాన్ని బహూకరిస్తున్న కొరిపల్లి

ఖమ్మం మామిళ్లగూడెం: దళితరత్న అవార్డు గ్రహీత, మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధ్యక్షుడు కొరిపల్లి శ్రీనివాస్‌మాదిగ, తెలంగాణ ఎమ్మార్పీఎస్ సంఘాల సంయుక్త ఆధ్వర్యాన శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లో మార్యదపూర్వకంగా కలిసి బుద్ధిడి విగ్రహాన్ని బహూకరించారు. అనంతరం సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కనకరాజుమాదిగ, బలరాం మాదిగ, సాయినాథ్ మాదిగ, కృష్ణబాబు, పద్మయ్య, వెంకటరమణ, బాలకృష్ణ, రవిశంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి


ఓటు ప్రాధాన్యతను వివరిస్తున్న తహసీల్దార్

తిరుమలాయపాలెం: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ పీ.వీ.రామకృష్ణ కోరారు. శనివారం మండలంలోని జల్లెపల్లి పాఠశాలలో ఎస్‌వీఈఈపీ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఓటుహక్కు ప్రాధాన్యతను వివరించారు. మంచి ప్రజాస్వామ్యాన్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు మాత్రమే సరియైన ఆయుధమని, 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం ఫామ్ 6 ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ గిరిధర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, పాఠశాల హెచ్ఎం దారా రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని గాంధీచౌక్ 33/11 కేవీ సబ్ స్టేషన్, ఎస్ఎస్‌పీ సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ శివాలయం రోడ్ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్–1, 3 ఏఈ ఆపరేషన్స్ మాళ్విక, బి.తావుర్యా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీచౌక్ ఫీడర్ పరిధిలో ఎమ్మార్వో ఆఫీస్ రోడ్, సాయిరాం థియేటర్ రోడ్, మోతీనగర్, బొక్కలగడ్డ, పంపింగ్ వెల్ రోడ్, ఫిల్టర్ బెడ్, పంపింగ్‌వెల్ రోడ్, ఆటోస్టాండ్, పెద్దమ్మ తల్లి గుడి తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. అలాగే ఎస్ఎస్‌పీ సబ్ స్టేషన్ పరిధిలో బైపాస్ రోడ్, కొత్త బస్టాండ్ ప్రాంతం, వికలాంగుల కాలనీ, రమణగుట్ట ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

'గోపా' అభివృద్ధికి కృషి చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌గౌడ్

ఖమ్మం మామిళ్లగూడెం: వివిధ రంగాల్లో ఉన్న గౌడ కులస్తులు గోపా సంఘంలో సభ్యత్వం తీసుకొని సంఘానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల రమేష్‌గౌడ్ తెలిపారు. శనివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గీత కార్మికులకు వృత్తిపరంగా, రాజకీయంగా, విద్య, వైద్య, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ప్రతీ గౌడ సంఘాలు తోడ్పాటునందించాలని కోరారు. అలాగే గౌడ పేద విద్యార్థులకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ గౌడసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లుగౌడ్, గోపా ఉపాధ్యక్షులు డాక్టర్ గోపగాని సురేందర్, దుర్గా ప్రసాద్, రమేష్, డాక్టర్ నారగాని రాంప్రసాద్, మధు, యాదగిరి, గోపి, సతీష్, మహేష్, వీరబాబు, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ది ఫ్యామిలీ స్టార్
వినోద	టిల్లు2
సాయిరాం	బడే మియా చోటే మియా
ఆదిత్య	గీతాంజలి
శ్రీనివాస	మంజుమ్మల్ బాయ్స్
సుందర్	లవ్ గురూ

– ఖమ్మంగాంధీచౌక్


ఖమ్మం కాల్వొడ్డులో పుచ్చకాయల విక్రయాలు ఇలా..


కామేపల్లి: విక్రయానికి సిద్ధంగా ఉన్న కొబ్బరి బొండాలు

అమ్మకాలు ఫలప్రదం..!

సీజనల్ పండ్లకు ఫుల్ డిమాండ్

- వేసవితాపం నుంచి ఉపశమనం కోసం కొనుగోళ్లు
- పుచ్చకాయలు, కొబ్బరి బొండాలకు పెరిగిన డిమాండ్
- ధర పెరిగినా కొనుగోలు చేసేందుకు వెనుకాడని జనం
- సీజన్‌ను అందిపుచ్చుకుంటున్న వ్యాపారులు

సండే స్పెషల్

ఎండలు అందరినీ అతలాకుతలం చేస్తున్నాయి. వేసవితాపం నుంచి ఉపశమనం పొందేందుకు వివిధ రకాల పండ్ల రసాలు, శీతలపానీయాలు, కొబ్బరిబొండాలు, పుచ్చకాయలు, నిమ్మకాయ సోడా స్టాళ్లను ఆశ్రయిస్తుండడంతో 'చల్లని'వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. దారి వెంట ఎక్కడ చూసినా ఒక్కో రకమైన పదార్థాలతో ఉన్న తోపుడు బండ్లు ఎండనపోయే వారికి ఉపశమనం కలిగిస్తున్నాయి. చీకటి పడినా భానుడి భగభగ తగ్గక పోవడంతో పొద్దుపోయే వరకూ గిరాకీలు బాగా ఉంటున్నాయి. ధరలను లెక్కచేయకుండా పండ్లు లభించే కేంద్రాల వద్దకు వెళ్లి కొనుగోలు చేసేందుకు, తినేందుకు, తాగేందుకు ఇష్టపడుతున్నారు.

– ఖమ్మంసహకారనగర్/కామేపల్లి

'పుచ్చ'ంత.. నిశ్చింత



గతంలో పుచ్చకాయల విక్రయాలు ఎక్కడో ఒకచోట పలు ప్రధాన సెంటర్లలో మాత్రమే విక్రయిస్తుండే వారు. కానీ ఈఏడాది ఎక్కడచూసినా పుచ్చకాయల విక్రయాలే కనబడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచే ఇల్లెందు క్రాస్‌రోడ్డు, ఎన్నెస్పీ కాల్వపైన, మమత ఆస్పత్రి రోడ్, కాల్వొడ్డు, ముస్తఫానగర్, బైపాస్‌రోడ్డు తదితర ప్రాంతాల్లో పుచ్చకాయలను విక్రయించేందుకు వ్యాపారులు అందుబాటులో ఉంచుతున్నారు. కొన్నిప్రాంతాల్లో పుచ్చకాయ ముక్కలు సైతం విక్రయాలు జరుగుతున్నాయి. ఎండ వేడి అధికంగా ఉంటున్న క్రమంలో వినియోగదారులు మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో వీటిని కొనేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

ధరలిలా...

సీజనల్‌గా ఉండే వ్యాపారం కావటంతో పుచ్చకాయలను కొనేందుకు ఆసక్తి కనబరుస్తుండగా.. కొన్ని ప్రాంతాల్లో కిలో ధర, కాయ సైజు ధర ఆధారంగా విక్రయాలు, కొనుగోళ్లు జరుగుతున్నాయి. పుచ్చకాయలు కిలో ధర రూ.20 నుంచి రూ.30 వరకు విక్రయాలు చేస్తుండగా.. నాటు పుచ్చకాయ ధర కిలో రూ.30 నిర్ణయించి విక్రయాలు చేస్తున్నారు. అదేవిధంగా నిన్న, మొన్నటి వరకు బొండాల సైజును బట్టి ఒక్కోటి రూ.15 నుంచి రూ.20 వరకు అమ్మకాలు చేపట్టారు. ప్రస్తుతం సీజన్‌లో కొబ్బరి బొండాలకు డిమాండ్ పెరగడంతో వాటి ధరను కూడా రూ.30 వరకు పెంచారు. కొన్ని ప్రాంతాల్లో రూ.30 పైమాటే ఉంది.

కొబ్బరి బొండాలకు యమ గిరాకీ..



వేసవి ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు చల్లటి పానీయాలతో పాటు ప్రతి ఏటా కొబ్బరి బొండాలకు గిరాకీ పెరుగుతూనే ఉంటుంది. సాధారణంగా కొబ్బరి బొండా నీళ్లు చల్లదనంతో పాటు ఆరోగ్యకరమైనవి కావడంతో ప్రజలకు నిత్యావసర వస్తువుగా మారింది. దీంతో ఏడాదిలో అన్ని రోజులూ అందుబాటులో ఉంటుంది. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు కొంత మేర భారంగా భావిస్తున్నా ఎండల తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు తప్పనిసరి పరిస్థితిలో కొనుగోలు చేయక తప్పడం లేదని పలువురు అంటున్నారు.

వ్యాపారం పర్వాలేదు..



పుచ్చకాయలు కొనుగోలు చేసేందుకు వినియోగదారులు ఆసక్తి చూపిస్తున్నారు. మంచిగా నాణ్యమైన కాయలకు డిమాండ్ ఎక్కువగా ఉంది. ఆరేళ్లుగా ఈ వ్యాపారాన్నే జీవనాధారంగా ఎంచుకొని ముందుకు సాగుతున్నాం. ప్రస్తుతానికి వ్యాపారం పర్వాలేదు.

– బి.సాయి, పుచ్చకాయల వ్యాపారి

ఉపశమనం కోసం..



వేసవిలో తప్పకుండా పుచ్చకాయలు కొనుగోలు చేస్తుంటాను. ఎండ నుంచి కొంత ఉపశమనం లభిస్తుందని నమ్మకం. మధ్యాహ్నం ఏదైనా పనుల నిమిత్తం ఎండలో తిరిగినట్లయితే సాయంత్రం వేళ పుచ్చకాయ తింటే మంచిగా అనిపిస్తుంది.

– ఎస్.శ్రీనివాస్, వినియోగదారుడు

ధరలు పెరిగినా తప్పడం లేదు..



ఎండ తీవ్రత కారణంగా కొబ్బరి బొండలకు డిమాండ్ పెరిగింది. ఈ ఏడాది వాతావరణం అనుకూలించకపోవడంతో పంట దిగుబడి తగ్గడంతో ధరలను పెంచామని వ్యాపారులు అంటున్నారు. ఎండ తీవ్రత నుంచి ఉపశమనానికి, ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు కొనుగోలు చేయక తప్పడం లేదు.

– వడ్డె వరప్రసాద్, పండితాపురం

దిగుబడి తగ్గడంతో డిమాండ్..



ఈ ఏడాది బొండాలకు ధరలు పెరిగాయి. ప్రసుత్తం మార్కెట్‌లో రూ.30 ఉంది. కాయ సైజు ను బట్టి వ్యాపారులు అమ్ముతున్నారు. డిమాండ్ ఉండడంతో తోట వద్దకే వ్యాపారులు వచ్చి బొండాలను కొని తీసుకెళ్తున్నారు.

– ఎ.ప్రభాకర్, కొబ్బరి తోట రైతు, పండితాపురం

ఆరోగ్యానికి చాలా మంచిది..



వేసవిలో ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు కొబ్బరి నీళ్లు ఎంతగానో దోహదపడతాయి. కూల్ డ్రింక్స్, ఇతర పానీయాల కంటే కొబ్బరి బొండా నీళ్లు ఎంతో మంచివి. ఇతర పానీయాలు తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు రావచ్చు.

– డాక్టర్ శిరీష, పీహెచ్‌సీ వైద్యాధికారి, కామేపల్లి

భక్తులకు దక్కని అమ్మవారి దర్శనం..

పూజారిని మార్చాలని భక్తుల డిమాండ్


ఉదయం మూసిఉన్న బాల దేవాలయం


ఆలయంలో అమ్మవారు

కామేపల్లి: దేవుడు కరుణించినా.. పూజారి కరుణించ లేదు... అనే సామెతలా ఉంది కొత్త లింగాల శ్రీ కోటమైసమ్మతల్లి దేవాలయ నిర్వహణ. దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఆలయ పూజారి పుల్లయ్యశర్మ తన ఇష్టారీతిన వ్యవహరిస్తున్నాడని భక్తులు ఆరోపిస్తున్నారు. ఉదయం 6.30 నుంచి 12.30 గంటల వరకు సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల వరకు దేవాలయం తీసి ఉండాల్సిన్నప్పటికీ సమయపాలన పాటించడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. పూజారి దేవాలయంలో భక్తులకు అందుబాటులో లేకుండా ఇతర దేవాలయాలు, శుభకార్యాలకు వెళ్తుండడంతో ఆలయం తెరిచేవారు లేక అమ్మవారిని దర్శించుకునే భాగ్యం లేకుండా పోతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తో దేవాలయ ఆదాయం తగ్గిపోతుంది. పూజారి వ్యవహార శైలీతో దేవాలయ పునర్నిర్మాణ పనులు ఆగిపోయాయని, దాతలు సైతం ముందుకు రావడంలేదని, దేవాలయ స్థలదాత సైతం పలుమార్లు దేవాదాయశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు చెబుతున్నారు. శనివారం ఉదయం 7 గంటలు దాటిన కూడా దేవాలయం తలుపులు తీయలేదు,సాయంత్రం దేవాలయ తలుపులు తీసి వేరే శుభకార్యానికి వెళ్లడంతో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులు తిరిగి వెళ్లిపోయారు. ఈ విషయంపై దేవాదాయశాఖ ఖమ్మం విభాగం పరిశీలకులు ఆర్.సమతను వివరణ అడగగా మూడు రోజుల క్రితమే పూజారిని మందలించామని, భక్తులకు ఇబ్బందులు చూస్తామని, దేవాలయ సందర్శన వేళలు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మంత్రి పొంగులేటి ప్రత్యేక పూజలు


పూజలు చేస్తున్న మంత్రి శ్రీనివాసరెడ్డి

తిరుమలాయపాలెం: మండలంలోని హైదర్‌సాయిపేటలో శనివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ లింగా బస్వేశ్వరస్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తొలుత ఆలయ కమిటీ సభ్యులు మంత్రి పొంగులేటికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి ఇబ్బందులపై గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా రెండు, మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం నాగ్య సాధు ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ మంగీలాల్, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ చావా శివరామకృష్ణ మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు నూకల నరేష్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆత్మీయ పలకరింపు..

కూసుమంచి: మండల కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ నాయకుడు హఫీజుద్దీన్‌కు ఆయన స్వగృహంలో మంత్రి శ్రీనివాసరెడ్డి శనివారం ఆత్మీయ పలకరింపు చేసి తేనేటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభం


పూజలో పాల్గొన్న గ్రామస్తులు

కామేపల్లి: మండలంలోని నెమలిపురితండాలో శ్రీ రామచంద్రస్వామి దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య మంగళతోరణం, విఘ్నేశ్వపూజ, పుణ్యాహవాచనం, ప్రతిష్ఠ సంకల్పం, యాగశాల ప్రవేశం, అఖండ దీపారాధన, స్వామి ప్రతిష్ఠమూర్తుల ఊరేగింపు, నీరాజన మంత్ర పుష్పాలు వంటి పూజలు, హోమాలు నిర్వహించగా గ్రామంలోని దంపతులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆదివారం స్వామి జలాదివాసం, క్షీరాధివాసం చేయనుండగా.. సోమవారం ఉదయం 8.26 గంటలకు యంత్ర ప్రతిష్ఠ అనంతరం మహా అన్నదానం కార్యక్రమం ఉంటుందని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్ని పూజలు చేశారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆవిర్భావ వేడుకలు


ఖమ్మం వేడుకలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు


కూసుమంచిలో పాల్గొన్న నాయకులు

ఖమ్మం సహకారనగర్/కూసుమంచి: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) ఆవిర్భవించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం జిల్లాలో సంఘం ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గాభవాని, సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ.వీ.నాగమల్లేశ్వరరావు, పారుపల్లి నాగేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.నర్సయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం, కూసుమంచిలోని సంఘం కార్యాలయం వద్ద సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంఘం ఏర్పడి 50 ఏళ్ల, తెలంగాణ రాష్ట్రం విడిపోయాక టీఎస్ యూటీఎఫ్ ఏర్పడి పదేళ్ల పూర్తయినట్లు తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంఘం పనిచేస్తుందన్నారు. బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను ఈ నెల 23వ తేదీన రిలీవ్ చేయాలని, ఎన్నికల కమిషన్ అనుమతితో బదిలీల, పదోన్నతుల షెడ్యూల్‌ను పూర్తి చేయాలన్నారు. సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని, టెట్ అర్హత మార్కులను 35 శాతానికి కుదించాలని, పండిట్స్, పీఈటీల అప్‌గ్రేడ్ పోస్టులను పాఠశాలల వారీగా విభజించి పదోన్నతులు కల్పించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, మెరుగైన ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ, అన్ని ఆస్పత్రుల్లో చెల్లుబాటు అయ్యేలా ఆరోగ్యకార్డులను అమలు చేయాలన్నారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో నరసింహారావు, వెంకన్న, షమీ, రాంబాబు, రాందాస్, సురేష్, నాగేశ్వరరావు, ఉద్దండ్, మహేష్, శ్రీనివాసరావు, డి.రవికిరణ్, పరుచూరి కృష్ణారావు, ఆర్.వీరాస్వామి, ఎం.రాణి, టి.విజయలక్ష్మి, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్ కుటుంబానికి రూ. 91 వేల ఆర్థికసాయం


ఆర్థిక సాయం అందిస్తున్న యూనియన్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్/ఖమ్మంఅర్బన్: అనారోగ్యంతో ఇటీవల మృతిచెందిన టూవీలర్ మెకానిక్ బత్తిని నిఖిల్(23) కుటుంబానికి సహచర మెకానిక్‌లు అండగా నిలిచారు. శనివారం టూ వీలర్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యాన నిఖిల్ కుటుంబానికి రూ. 86 వేలు, శివ రియల్ ఎస్టేట్స్ ఆధ్వర్యాన రూ. 5 వేలను అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో ఉంటున్న నిఖిల్ కుటుంబీకులకు ఈ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో శివ రియల్ ఎస్టేట్ అధినేత శివ రామకృష్ణ, టూ వీలర్స్ యూనియన్ అధ్యక్షుడు వంగాల కొండల్‌రావు, కార్యదర్శి లింగబోయిన మురళి, బుల్లెట్ శ్రీను, టీవీఎస్ రమేష్, బ్రహ్మం, లాలయ్య, రామాచారి, అనిల్, శేషు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల విస్తృత ప్రచారం


వ్యవసాయ మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న వినీలారావు, తదితరులు

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ ఖమ్మం అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు విజయాన్ని కాంక్షిస్తూ బీజేపీ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. శనివారం ఖమ్మం 50వ డివిజన్‌లో తాండ్ర సతీమణి వినీలారావు తన చిన్న కుమారుడు వినయరావు, బీజేపీ టూటౌన్ ప్రధాన కార్యదర్శి మహేందర్‌సింగ్‌తో కలిసి కూరగాయల మార్కెట్‌లో విస్తృత ప్రచారం చేశారు. భారత్ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మోదీని మూడోసారి అధికారంలోకి తీసుకు రావటానికి వినోద్‌రావుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం యువకులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్‌ప్రతాప్, దనియాకుల వెంకటనారాయణయాదవ్, సుధాకర్, సాయిరాం, మేకల నాగేందర్, దాసరి మధు, ఈశ్వర ప్రగడలలిత, రవిగౌడ్, ఫణికుమారి, రజనిరెడ్డి, నీలిమ శ్రీనివాసరెడ్డి, వెంకట్, కృష్ణచారి, నటరాజ్, కల్యాణ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవంలో మంత్రులు


విద్యార్థిని అభినందిస్తున్న మంత్రి తుమ్మల

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతస్థానాలకు చేరుకోవాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మమతా రోడ్‌లో గల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ 2వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే వ్యక్తిత్వాన్ని మెరుగుపర్చుకోవాలన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ కడారి రవీందర్‌రెడ్డి మాట్లాడగా.. పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న పాఠశాల వార్షిక రిపోర్ట్‌ను వివరించారు. తొలుత మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా.. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. పలువురి విద్యార్థులకు అవార్డులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు పస్నీరు జగన్ మోహన్‌రెడ్డి, యోగానంద రెడ్డి, కడారి వినీతరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే..


సర్వజ్ఞ వేడుకలో వైద్యురాలు స్వర్ణకుమారి, యజమాన్యం నాగేంద్రకుమార్, నీలిమ


శ్రీచైతన్య ఇంటర్నేషనల్‌లో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డైరెక్టర్ శ్రీవిద్య

ఖమ్మం సహకారనగర్: నగరంలోని సర్వజ్ఞ, మమత రోడ్‌లోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ పాఠశాలల్లో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత వేడుకలను ఆయా పాఠశాలల యాజమాన్యాలు, హాజరైన ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే పట్టాలు అందించారు.

'హార్వెస్ట్ స్ప్రింగ్‌లీఫ్'లో కాన్వొకేషన్ వేడుకలు


వేడుకలో పాల్గొన్న యాజమాన్యం, చిన్నారులు

ఖమ్మంరూరల్: మండలంలోని కరుణగిరిలో గల హార్వెస్ట్ స్ప్రింగ్‌లీఫ్ పాఠశాలలో శనివారం యూకేజీ విద్యార్థులకు కాన్వొకేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రత్యేక అలంకరణలతో నృత్యాలు చేస్తూ అలరించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పి.రవిమారత్ మాట్లాడుతూ.. ఎంత ఉన్నత విద్యావంతులైనా ప్రాథమిక స్థాయి నుంచే చక్కటి క్రమశిక్షణ అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డి, ప్రధానోపాధ్యాయులు రాజన్, ప్రీతి, చందన, చాకయ్య, సరస్వతి, పాల్గొన్నారు.

'న్యూ ఇరా' విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం సహకారనగర్: నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ (ఎన్ఎస్ఓ), ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్(ఐఎన్‌టీఎస్ఓ) విద్యార్థులకు నిర్వహించిన సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని న్యూ ఇరా పాఠశాల చైర్మన్ ఐ.వీ. రమణారావు, డైరెక్టర్ పి.భూమేశ్వరరావులు తెలిపారు. శనివారం ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించిన సందర్భంగా వారు మాట్లాడారు. 6వ తరగతి విద్యార్థి జైవిన్ జాతీయ స్థాయిలో 4వ ర్యాంక్, బి.మనోజ్‌కుమార్ 5వ ర్యాంక్ సాధించారన్నారు. వీరితో పాటు టి.శ్రీఅభిజ్ఞ, సీహెచ్.లక్ష్మీఅనన్య, సాత్విష, బి.అస్మిత, బి.హేమలత బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

'డేర్' విద్యార్థులు..

ఖమ్మంరూరల్: జేఎన్‌టీయూహెచ్ శనివారం ప్రకటించిన ఎంబీఏ మొదటి సంవత్సర ఫలితాల్లో మండలంలోని కొత్తూరులో గల డేర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు గాయత్రి, ఎం.రాజేష్, ఎస్.జయశ్రీలు ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల చైర్మన్ దరిపల్లి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో మరిన్ని మంచి ఫలితాల కోసం కృషి చేస్తామన్నారు. కరస్పాండెంట్ స్వాతి, రవిచంద్ర, రమ్యశ్రీ, ప్రవీణ్, ప్రసన్న, పుల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.


గాయత్రి


రాజేష్


జయశ్రీ